క్లుప్తంగా

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

నవీపేట: మండలంలోని గోదావరి నది తీరంలోని యంచ బ్రిడ్జిపై కొనసాగుతున్న వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను సీపీ సాయిచైతన్య గురువారం అర్ధరాత్రి పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి నిమజ్జనానికి వచ్చిన గణేష్ విగ్రహాల రథాలను పరిశీలించారు. బ్రిడ్జిపై ఎలాంటి ట్రాఫిక్ లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అందుబాటులో ఉన్న గజ ఈతగాళ్ల వివరాలను తెలుసుకున్నారు. పోలీస్ అధికారులు ఉన్నారు.

గణేశ్ నిమజ్జన ప్రక్రియ సజావుగా పూర్తి చేస్తాం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ డివిజన్ పరిధిలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తున్నట్లు ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎక్కడా ఎలాంటి పొరపాటు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్మూర్ డివిజన్‌లో సుమారు 660 వినాయక విగ్రహాలు నెలకొన్నాయని అందులో 253 నిర్వాహకులు నిమజ్జనం చేశారని అన్నారు. మిగతావి శనివారం నిమజ్జనం కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండపాల నిర్వాహకులు డీజేలతో శోభాయాత్ర చేపట్టవద్దని సూచించారు. ఆర్మూర్, పెర్కిట్, మామిడిపల్లి చెరువులతో పాటు ప్రధాన చౌరస్తా వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు.

విద్యుత్ లైన్ల ఎత్తు పెంపు

వేల్పూర్: వేల్పూర్‌లో వినాయక నిమజ్జనం జరిగే మర్సుకుంట చెరువులో విగ్రహాలు తరలించే దారిలో రెండు విద్యుత్ లైన్లు తక్కువ ఎత్తులో ఉన్నాయి. దీంతో విగ్రహాలను తీసుకెళ్లేటప్పుడు విద్యుత్ వైర్లకు తాకి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉండడంతో వాటిని సరిచేయాలని గ్రామస్తులు కోరారు. మండల ట్రాన్స్‌కో ఏఈ యశ్వంత్‌రావు ఆధ్వర్యంలో లైన్‌మన్లు వెంటనే విద్యుత్తు లైన్ల ఎత్తును పెంచారు. దీంతో వినాయక విగ్రహాలకు విద్యుత్తు వైర్ల ద్వారా ఆటంకం లేకుండా తరలించడానికి మార్గం సుగమమైంది.

ఘనంగా మాసపూజోత్సవం



బాల్కొండ: మండల కేంద్రంలో అయ్యప్ప మాస పూజోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, గణపతి పూజ, అయ్యప్ప 18 మెట్ల పూజ చేపట్టారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో వినాయక నవరాత్రుల సందర్భంగా స్థానిక దాస్ హనుమాన్ మందిరంలో గణపతి హోమం నిర్వహించారు. లోక కల్యాణార్థం హోమం నిర్వహించినట్లు పండితులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ. 30 వేల నష్ట పరిహారం చెల్లించాలి



బోధన్ రూరల్: వరద ముంపునకు గురై పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేల పరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వడ్డి మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి రైతుకు సంబంధించిన పంట నష్టాన్ని నమోదు చేసుకుని పరిహారం అందేలా చూడాలన్నారు. శుక్రవారం ఇటీవల కురిసిన భారీ వర్షానికి పంటలు నష్టపోయిన బోధన్ మండలంలోని కల్దుర్కి, సిద్ధాపూర్, ఖండ్‌గాం, బిక్నెల్లి గ్రామాల్లో పార్టీ మండల నాయకులతో కలిసి పర్యటించి రైతులతో మాట్లాడారు. పంట నష్టం వివరాలను రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, లక్ష్మారెడ్డి, జంగం వెంకటేశ్, నాయకులు మనోహర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

రెంజల్: ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు ముంపునకు గురైన రైతులు ఆయా గ్రామాల ఏఈవోలకు దరఖాస్తు చేసుకోవాలని మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి సిద్ధి రామేశ్వర్ సూచించారు. మండలంలోని కందకుర్తి, తాడ్‌బిలోలి, బోర్గాం గ్రామాల రైతులకు చెందిన సోయా, వరి పంటలు పూర్తిగా నీట మునిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 33 శాతం పంట నష్టం వాటిల్లిన రైతులు పరిహారానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌తో నష్టపోయిన రైతులు మాత్రమే తమ పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ప్రతులను ఏఈవోలకు అందించాలన్నారు. పంటలు నష్టపోయినా వచ్చిన దిగుబడిని సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేస్తామని అన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

- భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు



రెంజల్‌లోని శంభాజీ నగర్ గణేశ్ పూజలో పాల్గొన్న ఎస్సై చంద్రమోహన్



సత్య గణపతికి నక్షత్ర హారతి ఇస్తున్న మంగీరాములు మహరాజ్

సాక్షి నెట్‌వర్క్: గణేశ్ మండపాల్లో గణనాథులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాయి. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మండపాల నిర్వాహకులు శుక్రవారం ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన కర్ర గణపతి వద్ద ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వేల్పూర్ మండలం పడగల్‌లో క్రేజీ యూత్ నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద లడ్డూకు నిర్వహించిన వేలంలో రూ. 21 వేలకు ఏఎంసీ మాజీ చైర్మన్ కొట్టాల చిన్నారెడ్డి దక్కించుకున్నారు. రుద్రూర్‌లోని నవయుగ గణేశ్ మండలి, శ్రీ సార్వజనిక్ గణేశ్ మండలి వినాయకులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దర్శించుకున్నారు.

డైమాండ్ జూబ్లీ 'సార్వజనిక్ గణేశ్ మండలి'

రుద్రూర్: మండల కేంద్రంలోని సార్వజనిక్ గణేశ్ మండలి వారు సిద్ధి వినాయకుని డైమండ్ జూబ్లీ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు కుంకుమార్చన, హోమం, స్వామీజీల ప్రవచనం, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. మండపం వద్ద ప్రతి రోజు చిన్నారులు, మహిళలకు ఆటల పోటీలు, రంగోళి, రన్నింగ్ వివిధ పోటీలు నిర్వహించారు. ఈ ఏడాది వేదికను బస్టాండ్ వెనుక ఉన్న విశాలమైన స్థలానికి మార్చారు. వర్షం కురిసినా ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు. శనివారం నిమజ్జనం రోజున ఆర్కెస్ట్రా, జబర్దస్త్ టీమ్ పోక్ సింగర్స్ లక్ష్మి, మామిడి మౌనికలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు సార్వజనిక్ గణేశ్ మండలి అధ్యక్షుడు చిదుర వీరేశం తెలిపారు.



రుద్రూర్‌లోని సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో కొలువుదీరిన సిద్ధి వినాయకుడు



రుద్రూర్‌లో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



పడగల్‌లో లడ్డూను దక్కించుకున్న ఏఎంసీ మాజీ చైర్మన్



అంకాపూర్‌లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న హిందూ సేవా సమితి ప్రతినిధులు

రుద్రూర్‌లో ట్రాఫిక్ జామ్



రుద్రూర్: మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీ వద్ద శుక్రవారం రెండు లారీలు గుంతలో కూరుకుపోవడంతో సుమారు అరగంట పాటు ట్రాఫిక్ జామ్ అయింది. బోధన్ వెళుతున్న లారీని డ్రైవర్ రివర్స్ తీసుకుంటుండగా గుంతలో ఇరుక్కుంది. ఈ సమయంలో వచ్చిన మరో లారీ పక్క నుంచి వెళ్తుండగా మరొక గుంతలో పడింది. దీంతో రుద్రూర్–బోధన్ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం తెలుసుకున్న సీఐ కృష్ణ, ఎస్సై సాయన్న ఘటన స్థలానికి చేరుకుని లారీలను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయించారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



నాళేశ్వర్‌లో భూమి పూజ చేస్తున్న మోహన్‌రెడ్డి



కొత్తపల్లిలో భూమి పూజ చేస్తున్న నాయకులు

నవీపేట: మండలంలోని నాళేశ్వర్, బినోల గ్రామాల్లో ఎంపీ ల్యాడ్ నిధులతో నిర్మించతలపెట్టిన అభివృద్ధి పనులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. నాయకులు ద్యాగసరిన్, రాధ, శ్రీధర్, శ్రీకాంత్, రాజేందర్‌గౌడ్, భూషణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని కొత్తపల్లిలో నూతనంగా నిర్మించే జీపీ భవన నిర్మాణానికి శుక్రవారం మాజీ సర్పంచ్ రత్నకుమారి, స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. మాజీ ఎంపీటీసీ దామోదర్ రావు, మాజీ ఉపసర్పంచ్ నరేశ్, గ్రామ పెద్దలు భరత్, విఠల్, రామకృష్ణ, సాయిబాబా, హనుమంతు, బాబి, సుధాకర్, మురళి, దత్తు పాల్గొన్నారు.

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలో మహిళా సంఘం భవనంతో పాటు ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి స్థానిక నాయకులు శుక్రవారం భూమి పూజ చేశారు. బార్ల ముత్యం రెడ్డి, మల్లా రెడ్డి, కాంముక్కెర విజయ్, నవనీత్, మల్లేశ్ పాల్గొన్నారు.

క్రైమ్స్..

కలుషిత ఐస్‌క్రీమ్ విక్రయంపై కేసు నమోదు

నవీపేట: మండలంలోని ధర్యాపూర్ తండాలో కలుషిత ఐస్‌క్రీమ్ విక్రయించిన ఎడపల్లికి చెందిన చాంద్ పాషాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి శుక్రవారం తెలిపారు. గురువారం సాయంత్రం చీమలు, బూజు పట్టిన ఐస్‌క్రీములను చిన్నారులకు విక్రయించడంతో వారు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో తండాకు చెందిన అంబర్‌సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా చాంద్ పాషాపై కేసు నమోదు చేశామన్నారు.

చెట్టును ఢీకొన్న ఆటో: ఒకరి మృతి



మోర్తాడ్(బాల్కొండ): ఓ ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఒకరు మృతిచెందారు. ఎస్సై రాజేశ్వర్ తెలిపిన వివరాలు ఇలా.. నిర్మల్‌కు చెందిన పోగుల సత్యనారాయణ (48) గురువారం రాత్రి ఓ పని నిమిత్తం సమీప బంధువుతో కలిసి ఆటో నడుపుకుంటూ ఏర్గట్ల గ్రామానికి వచ్చాడు. పని ముగిసిన అనంతరం అర్ధరాత్రి తిరిగి అతడు ఆటో నడుపుతూ నిర్మల్‌కు బయలుదేరాడు. ఏర్గట్ల పోలీసు స్టేషన్ పరిధిలోని బట్టాపూర్–తొర్తిల మధ్య ఉన్న రోడ్డుపై అతడి ఆటో అదుపుతప్పి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈఘటనలో ఆటో నడుపుతున్న సత్యనారాయణకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాక్లూర్ మండలంలో వృద్ధురాలు..

మాక్లూర్: ఆత్మహత్యకు యత్నించిన ఓ వృద్ధురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా.. మండలంలోని డీకంపల్లి గ్రామానికి చెందిన జీలకర్ర ముత్తెమ్మ(69) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో ఆమె జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి పురుగుల మందు తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను గమనించి చికిత్స నిమిత్తం జిల్లాకేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు పోశెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

విద్యుత్ షాక్‌తో బాలుడికి గాయాలు

వర్ని: మండలంలోని పాత వర్ని గ్రామంలో ఓ బాలుడికి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా.. పాత వర్ని గ్రామానికి చెందిన గడ్డం నరేష్ (7) శుక్రవారం గ్రామంలోని వీరభద్ర ఆలయం నుంచి ఇంటికి బయలుదేరాడు. ఈక్రమంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న తీగను పట్టుకోవడంతో అతడికి కరెంట్ షాక్ తగిలింది. వెంటనే స్థానికులు గమనించి కర్రతో బాలుడిని కొట్టడంతో కింద పడిపోయాడు. అనంతరం బాలుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఆర్మూర్: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ఏ ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావడం లేదని టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్ పద్మ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవనంలో శుక్రవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్, కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి కార్మికుల కుటుంబాలను బానిసలుగా మారే పరిస్థితి వచ్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అధికారంలోకి అమలు చేయడం లేదన్నారు. నాయకులు ముత్తన్న, సత్తెమ్మ, రాజేశ్వర్, హనీశ్, అరవింద్, రమ, పుష్పలత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఏఈవో పై ఫిర్యాదు



రెంజల్: కందకుర్తి ఏఈవో గోపిపై శుక్రవారం స్థానిక రైతులు జిల్లా వ్యవసాయాధికారి గోవిందుకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు గతంలో ఏఈవో పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ శుక్రవారం కందకుర్తి గ్రామ పంచాయతీలో విచారణకు వచ్చారు. ఏఈవో గోపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రైతులకు సమాచారం అందించడంలేదని స్థానికులు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులు ప్రభుత్వం అందించే నష్ట పరిహారానికి దూరం కావాల్సి వస్తోందని వాపోయారు. ఆయన పై విచారణ చేపట్టి చర్యలు తీసుకునాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

రుద్రూర్: కోటగిరి, రుద్రూర్ మండలాల్లో ఈద్ మి లాద్ ఉన్ నబీ పండగను శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముస్లిములు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర, ఆయన ప్రవచనాల గూర్చి వివరించారు.

సంక్షిప్తం

బీజేపీలో పలువురి చేరిక



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు చిల్క రఘు, చిల్క పెద్ద సాయిరాం, బ్రహ్మదండి శ్రీనివాస్, కండక్టర్ శ్రీనివాస్ శుక్రవారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నర్సయ్య, నాయకులు దినేశ్, గోపినాథ్, లింగం ఉన్నారు.

నేడు గణేశ్ నిమజ్జన శోభాయాత్ర

బోధన్ రూరల్: పట్టణంలో గణేశ్ నిమజ్జన శోభాయాత్ర శనివారం మధ్యాహ్నం స్థానిక ఏకచక్రేశ్వరాలయం కేంద్రంగా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సార్వజనిక్ గణేశ్ మండలి అధ్యక్షుడు మాసుల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, సభ్యులు శివాలయంలో మాట్లాడుతూ.. నిమజ్జన శోభాయాత్రకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు సమయ పాలన పాటించాలని సూచించారు. సభ్యులు సందీప్, నంద్యాల శ్యాం, బీర్కూర్ బుజ్జి, రుద్ర సత్యనారాయణ, శంకర్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

వర్ని: వర్ని, కోటగిరి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు, కోటగిరి మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, వారి అనుచరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలంలోని హసకొత్తూర్‌లో పలువురు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, నాయకులు వేముల గంగారెడ్డి, కుందేటి శ్రీను, ఎడ్ల శ్రీకాంత్, ఏనుగు మనోహర్ తదితరులు ఉన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని 1300 ప్లాట్ల కాలనీలో విద్యుత్ తీగలకు తీగ జాతి మొక్కలు అల్లుకొని ప్రమాదకరంగా మారాయి. అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. సమీపంలో ఇళ్లు ఉండటంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ తీగలకు అల్లుకున్న తీగ మొక్కలను తొలగించాలని కోరుతున్నారు.

ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనం



నీలాలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



ఉమ్మెడ బ్రిడ్జి వద్ద..



భీమ్‌గల్‌లో..

రెంజల్/ నందిపేట్/ బాల్కొండ/ మోర్తాడ్/ ఆర్మూర్: తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం నిమజ్జనానికి తరలాయి. భక్తులు గణేశ్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. రెంజల్ మండలం నీలా, దూపల్లి, కందకుర్తి, బోర్గాం, బాగేపల్లి, వీరన్నగుట్ట తండా, కూనేపల్లి, సాటాపూర్ గ్రామాల్లో గణేశ్ నిమజ్జనాలు చేశారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్‌బాబు, ఎస్సై చంద్రమోహన్ పర్యవేక్షించారు. నందిపేట మండలంలోని ఉమ్మెడ శివారులోని గోదావరి బ్రిడ్జి వద్దకు రెండు రోజుల నుంచి భారీ విగ్రహాలు చేరుతున్నాయి. శనివారం జిల్లాలోని పలు గ్రామాల నుంచి విగ్రహాలు ఎక్కువ సంఖ్యల వస్తాయనే ఉద్దేశంతో క్రేన్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా, మోర్తాడ్, ఏర్గట్ల, భీమ్‌గల్ మండలాల్లో గణనాథులకు శోభాయాత్ర నిర్వహించారు. ఆర్మూర్ పట్టణ శివారులోని గూండ్ల చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.



ఆర్మూర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాకేశ్ రెడ్డి



ఏర్గట్లలో ..



కిసాన్‌నగర్‌లో..

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



వేల్పూర్‌లో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు..



ఆలూర్‌లో..

వేల్పూర్/ పెర్కిట్/ కమ్మర్‌పల్లి/ మోర్తాడ్: పేద, మధ్యతరగతి ప్రజలకు పన్నుల భారం పడకుండా ఉండేందుకు పలు రకాల వస్తువులపై జీఎస్టీని తగ్గించింది. దీంతో ప్రజలు, బీజేపీ నాయకులు శుక్రవారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సంబురాలు చేపట్టారు. ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. వేల్పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్, జిల్లా కార్యదర్శి నోముల నర్సారెడ్డి, శ్రీధర్‌గౌడ్, ప్రవీన్, లింగన్న, రాకేశ్, సాగర్, యాల్ల రమేశ్, బాస గంగాధర్, కృష్ణారెడ్డి, రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలూర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు సుర శ్రీకాంత్, నాయకులు సభాష్, యాదగిరి, బాస సురేష్, గంగాధర్, రవి, మధు, శివ, కేశవులు, దశ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు బద్దం రమేశ్‌రెడ్డి, నాయకులు సతీశ్, కొత్తపల్లి గణేశ్, గంగాధర్, మల్లేశ్ యాదవ్, పాల్కం నవీన్ తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు ఆరె రవీందర్, నాయకులు బిర్రు రామకృష్ణ, తోట గంగాధర్, కొట్టాల అశోక్, శెట్టి ప్రేమ్‌చంద్, యోగేశ్వర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



భీమ్‌గల్: బాబాపూర్‌లో..



కమ్మర్‌పల్లిలో..

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఆర్మూర్‌లో టీచర్లను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు..



వర్నిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

ఆర్మూర్‌టౌన్/ బాల్కొండ/ వర్ని/ నందిపేట్: ఆర్మూర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శుక్రవారం పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించారు. బాల్కొండలో లయన్స్ క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నందిపేటలో విశ్రాంత ఉపాధ్యాయుడు అబ్దుల్ నబీను 1989–90 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిలిండర్ లింగం, భోజాగౌడ్, రమేశ్, హన్మాండ్లు పాల్గొన్నారు. వెల్మల్‌లోని శ్రీ శారద విద్యానికేతన్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



వెల్మల్‌లో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్థిక సాయం అందజేత



పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన మీనుగు నరేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం నేను సైతం నాయకపోడు చేయూత వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ. 40 వేల ఆర్థిక సహాయాన్నిచ 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఆదివాసి నాయకపోడు జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, ఉద్యోగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్, రవి, గంగాధర్, పవన్, రాజేశ్వర్, గౌతం, నాగరా జు, శ్రీకాంత్, గిరీశ్, ప్రవీణ్, నర్సయ్య, మోహన్ ఉన్నారు.